# పర్యావరణ పరిరక్షణ

## విపత్తు - నిర్వహణ

### నమూనా ప్రశ్నలు

**1.** అంతర్జాతీయ విపత్తు కుదింపు మూడో సదస్సు ఎక్కడ జరిగింది?

1) 2015 మార్చి - సెండావ్ 2) 2016 మార్చి - సెండావ్

3) 2015 మార్చి - న్యూయార్క్ 4) 2015 మార్చి - పారిస్

**2.** కిందివాటిని జతపరచండి.

| వాయువు | అంశం/ప్రభావం |
|---|---|
| i) మిథైల్ ఐసోసైనేట్ | a) జైవిక వ్యవస్థ |
| ii) ఏజెంట్ ఆరెంజ్ | b) కిరణ ధార్మిక |
| iii) రేడియో తరంగాలు | c) రసాయనిక |
| iv) మైక్రోట్రాకిన్స్ | d) పారిశ్రామిక |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | a | b | c | d |
| 2) | d | c | b | a |
| 3) | a | b | d | c |
| 4) | d | c | a | b |

**3.** రాస్టార్, వెక్టార్ నమూనాలు ఎందులో భాగాలు?

1) భౌగోళిక సమాచార వ్యవస్థ 2) అంతర్జాలం

3) హార్డ్‌వేర్ 4) కంప్యూటర్ మానిటర్

**4.** నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ భూతల కేంద్రం (Earth Station) ఎక్కడ ఉంది?

1) షాద్‌నగర్ 2) జోద్‌పూర్ 3) నాగ్‌పుర 4) కోల్‌కతా

**5.** కిందివాటిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగం కానిది?

1) పేదరికం, ఆకలిని నిర్మూలించడం

2) ఉత్పత్తి, వినియోగాన్ని పెంపొందించడం

3) క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం

4) లింగ సమానత్వం, మహిళా సాధికారత

**6.** గ్రీన్‌పీస్ ఉద్యమం మొదట దేనికి వ్యతిరేకంగా జరిగింది?

1) అణు వ్యతిరేకత 2) పర్యావరణం

3) విష రసాయనాలు 4) పరిశ్రమలు

**7.** కిందివాటిలో జల కాలుష్యంలో భాగం కానిది?

1) కలరా 2) కామెర్లు

3) మలేరియా 4) డయేరియా

**8.** కిందివాటిని ఆరోహణ క్రమంలో అమర్చండి.

a) జాతీయ హరిత ట్రైబ్యునల్
b) జీవ వైవిధ్య చట్టం
c) జాతీయ వన్యప్రాణి చట్టం
d) జల కాలుష్య నియంత్రణ చట్టం

1) abcd 2) dcba 3) cdba 4) cdab

**9.** పర్యావరణంపై భారత పార్లమెంట్ చేసిన చట్టాల్లో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1) పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986
2) బయోస్ఫియర్ చట్టం - 1988
3) వాయు కాలుష్య నియంత్రణ చట్టం - 1981
4) హాట్‌స్పాట్ చట్టం - 2006

**10.** కిందివాటిలో సరైంది ఏది?

a) క్యోటో ప్రోటోకాల్ ఒప్పందం వాతావరణ మార్పునకు సంబంధించింది.
b) మాంట్రియల్ ప్రోటోకాల్ ఓజోన్ తరుగుదలకు సంబంధించింది.

1) a సరైంది 2) b సరైంది 3) a, b సరైనవి 4) a, b సరైనవికావు

**11.** కిందివాటిలో తప్పుగా ఉన్నది?

1) అంతర్జాతీయ సునామీ దినోత్సవం - నవంబరు 5
2) అంతర్జాతీయ అటవీ దినోత్సవం - మార్చి 20
3) అంతర్జాతీయ ధరిత్రీ దినోత్సవం - ఏప్రిల్ 22
4) అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం - మే 22

**12.** కిందివాటిని జతపరచండి.

| సమావేశం | వేదిక |
|---|---|
| i) ఓజోన్ తగ్గుదల సదస్సు | a) న్యూదిల్లీ |
| ii) అంతర్జాతీయ సౌర కూటమి సదస్సు | b) కిగాలి |
| iii) COP - 24 సదస్సు | c) న్యూయార్క్ |
| iv) సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సదస్సు | d) కొటావిస్ |
| | e) పారిస్ |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | a | b | c | d |
| 2) | d | c | b | a |
| 3) | e | d | c | a |
| 4) | b | a | d | c |

**13.** కిందివాటిలో సరైంది ఏది?

a) సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2015 - 30 వరకు వర్తిస్తాయి
b) SDG లో మొత్తం 17 లక్ష్యాలు, 169 ఉప లక్ష్యాలు ఉన్నాయి
c) సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2015, సెప్టెంబరు 25న ఆమోదించారు

1) a, b సరైనవి c సరైందికాదు
2) b c సరైనవి a సరైందికాదు
3) a, b, c సరైనవి
4) a, b, c సరైనవికావు

**14.** అప్పికో ఉద్యమం ఏ రాష్ట్రంలో జరిగింది?

1) ఝార్ఖండ్ 2) ఉత్తరాఖండ్ 3) కర్ణాటక 4) రాజస్థాన్

**15.** కిందివాటిలో పర్యావరణ ఉద్యమాల్లో తప్పుగా ఉన్నది ఏది?

1) క్షిపణులకు వ్యతిరేకంగా బాలియాపాల్ ఉద్యమం జరిగింది

2) మేధాపాట్కర్ 'నర్మద బచావో' ఆందోళన చేపట్టారు.

3) ఝార్ఖండ్‌లో చెట్లు నరకడంపై వ్యతిరేకంగా జంగిల్ బచావో ఉద్యమం జరిగింది.

4) యూరేనియం వ్యతిరేక ఉద్యమం 'నిశ్శబ్ద లోయ'.

**16.** కిందివాటిని జతపరచండి.

i) ధరిత్రీ సదస్సు — a) జోహెన్స్‌బర్గ్ - 2002

ii) పర్యావరణ సదస్సు — b) హైదరాబాద్ - 2012

iii) జీవవైవిధ్య సదస్సు — c) స్టాక్‌హోం - 1972

iv) సుస్థిరాభివృద్ధి సదస్సు — d) రియో - 1992

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | a | b | c | d |
| 2) | d | c | b | a |
| 3) | a | c | b | d |
| 4) | d | b | c | a |

**17.** జీవావరణ పిరమిడ్‌లో మొదటి మెట్టులో ఉన్నదెవరు?

1) శిఖరాగ్రదారులు

2) ఉత్పత్తిదారులు

3) ప్రాథమిక వినియోగదారులు

4) తృతీయ వినియోగదారులు

**18.** కిందివాటిలో జాతీయ విపత్తు నిర్వహణ సపోర్ట్ ప్రోగ్రాంను నిర్వహించేది?

1) ISRO 2) GIS 3) NRSA 4) NGRI

**19.** క్యోటో ప్రోటోకాల్ ఒప్పందం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?

1) 1987, సెప్టెంబరు 16

2) 1997, డిసెంబరు 11

3) 1999, ఆగస్టు 20

4) 2005, ఫిబ్రవరి 16

**20.** జాతీయ కార్యాచరణ ప్రణాళిక వాతావరణ మార్పు కోసం 2016 డిసెంబరులో ఎన్ని జాతీయ ప్రణాళికలను అమలుపరిచింది?

1) 6 2) 7 3) 8 4) 9

**21.** కిందివాటిలో సరైనవి గుర్తించండి.

a) 2016 కరవు నిర్వహణ కరదీపిక దీర్ఘకాలిక కరవు 33% ఉన్నట్లు పేర్కొంది.

b) కరవు పీడిత ప్రాంతం కింద 35% ఉన్నట్లు పేర్కొంది.

c) 10% కంటే ఎక్కువ అవపాతం లోపించినట్లయితే దాన్ని వాతావరణ కరవు అంటారు.

1) a సరైంది 2) b, c సరైనవి 3) a, c సరైనవి 4) a, b, c సరైనవి

**22.** కిందివాటిని జతపరచండి.

| అంశం | శాతం |
|---|---|
| i) కరవు ప్రభావం | a) 10% |
| ii) వరద ప్రభావం | b) 59% |
| iii) భూకంప ప్రభావం | c) 12% |
| iv) తుపాన్ల ప్రభావం | d) 68% |
| | e) 15% |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | a | b | c | d |
| 2) | d | c | a | b |
| 3) | e | d | c | b |
| 4) | d | c | b | a |

**23.** నైలోమీటర్ సాధనాన్ని దేన్ని అంచనా వేయడానికి ఉపయోగిస్తారు?

1) వరదలు 2) కరవులు 3) టోర్నడోలు 4) భూకంపాలు

**24.** కిందివాటిలో ఉష్ణ మండల చక్రవాత వర్గీకరణ వేగంలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1) తుపాన్ స్టోమ్ : 62 - 88 కేఎంపీహెచ్

2) వాయుగుండం : 31 - 49 కేఎంపీహెచ్

3) అల్పపీడన ద్రోణి : 50 - 61 కేఎంపీహెచ్

4) సూపర్ సైక్లోన్ : 221 కేఎంపీహెచ్ పైన

**25.** కొరియాలీస్ ఎఫెక్ట్ ప్రకారం చక్రవాతాల గమనాన్ని గుర్తించండి.

a) ఉత్తరార్ధ గోళంలో చక్రవాతాలు సవ్య పద్ధతిలో వీస్తాయి.

b) దక్షణార్ధ గోళంలో అపసవ్య పద్ధతిలో వీస్తాయి.

1) a సరైంది 2) b సరైంది 3) a, b సరైనవి 4) a, b రెండూ సరైనవికావు

**జవాబులు**

1-1; 2-2; 3-1; 4-1; 5-3; 6-1; 7-3; 8-3; 9-2; 10-3; 11-2; 12-4; 13-3; 14-3; 15-4; 16-2; 17-2; 18-3; 19-4; 20-3; 21-4; 22-4; 23-1; 24-3; 25-4.

**రచయిత: కె. గోవర్ధన్ రెడ్డి**

# పర్యావరణ పరిరక్షణ

## విపత్తు నిర్వహణ

## నమూనా ప్రశ్నలు

**1.** కిందివాటిలో సరైంది ఏది?

a) హజార్డ్ అనే పదం మొదట అరబిక్ భాష నుంచి వచ్చింది.

b) డిజాస్టర్ అనే పదం ఫ్రెంచ్ భాష నుంచి ఆవిర్భవించింది.

1) a సరైంది 2) b సరైంది

3) a, b సరైనవి 4) a, b రెండూ సరికావు

**2.** కిందివాటిలో ప్రకృతి విపత్తుల్లో భాగం కానిది?

1) హిమపాతాలు 2) ఉరుములు, పిడుగులు

3) వన నిర్మూలన 4) ఉష్ణశీతల గాలులు

**3.** ప్రస్తుతం దేశంలోని ఎన్ని రాష్ట్రాలు ప్రకృతి వైపరీత్యాల కింద ఉన్నాయి?

1) 25 2) 27 3) 29 4) 24

**4.** భారతదేశంలో భౌగోళికంగా కరవులు ఎక్కువగా ఏ ప్రాంతంలో సంభవిస్తున్నాయి?

1) తూర్పు, ఆగ్నేయ ప్రాంతం 2) ఉత్తర ప్రాంతం

3) పశ్చిమ - దక్షిణ భారత్ 4) గంగా - సింధూ మైదానం

**5.** విపత్తు సంభవించినప్పుడు అవసరమైనవి?

1) అత్యవసర స్పందన, సహాయం

2) పునరావాసం, పునర్నిర్మాణం

3) సంసిద్ధత

4) అన్నీ

**6.** కిందివాటిలో తప్పుగా ఉన్న దాన్ని గుర్తించండి.

a) జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాన్ని (NDRF) విపత్తు చట్టం సెక్షన్ 44 ప్రకారం ఏర్పాటు చేస్తారు.

b) NDRF కేంద్ర హోంమంత్రి నిర్వహణలో ఉంటుంది.

c) NDRF లో ప్రస్తుతం 12 బెటాలియన్లు ఉన్నాయి.

d) ప్రస్తుతం 10వ CRPF బెటాలియన్ విజయవాడలో ఉంది.

1) d 2) c 3) a 4) b

**7.** ప్రపంచంలో సంభవించే వైపరీత్యాల్లో కిందివాటిలో సరికానిది?

1) భూకంపాల వల్ల 8% నష్టం కలుగుతుంది

2) వరదల వల్ల 30% నష్టం కలుగుతుంది

3) చక్రవాతాల వల్ల 21% నష్టం కలుగుతుంది.

4) కరవుల వల్ల 20% నష్టం కలుగుతుంది.

**8.** ఏదైనా భౌగోళిక ప్రాంతంలో లేదా ఒక కమ్యూనిటీలో సంభవించే వైపరీత్యాల వల్ల జరిగే నష్ట తీవ్రత, పరిధి, పరిస్థితులు దేనికి దారితీస్తాయి?

1) దుర్బలత్వం
2) సామర్థ్యం
3) విపత్కర స్థితి
4) వైపరీత్యం

**9.** 1999, ఆగస్టు 20న విపత్తు నిర్వహణపై అత్యున్నతాధికార కమిటీని ఎవరి అధ్యక్షతన వేశారు?

1) కె.సి.పంత్
2) జె.సి. పంత్
3) హోంశాఖ కార్యదర్శి
4) మహావీర్ త్యాగి

**10.** విపత్తు తీవ్రతను సాధారణంగా దేన్ని బట్టి అంచనా వేస్తారు?

1) ప్రాణ నష్టం
2) ఆస్తి నష్టం
3) ప్రాణ, ఆస్తి నష్టం
4) పైవేవీకావు

**11.** కిందివాటిలో విపత్తులు, వాటి నోడల్ మంత్రి బాధ్యతలను జతపరచండి.

| విపత్తు | మంత్రి |
|---|---|
| i) పరిశ్రమలు - రసాయనాలు | A) హోంమంత్రి |
| ii) హిమపాతాలు | B) వ్యవసాయ మంత్రి |
| iii) కరవులు | C) రక్షణ మంత్రి |
| iv) NDRF | D) పర్యావరణ - అటవీ మంత్రి |
| | E) పరిశ్రమల మంత్రి |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | E | D | C | B |
| 2) | A | B | C | D |
| 3) | D | C | B | A |
| 4) | A | B | C | E |

**12.** కింది అంశాల్లో సరైన వాటిని గుర్తించండి.

a) జాతీయ విపత్తు నిర్వహణ మొదటి సమావేశం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 2006, నవంబరు 29న జరిగింది.

b) జాతీయ విపత్తు నిర్వహణ సమావేశాలకు ప్రధాన మంత్రి అధ్యక్షత వహిస్తారు.

1) a సరైంది
2) b సరైంది
3) a, b సరైనవి
4) a, b సరికావు

**13.** కిందివాటిని జతపరచండి.

| కమిటీ | ఛైర్‌పర్సన్ |
|---|---|
| i) క్యాబినెట్ కమిటీ | A) కేంద్ర హోంమంత్రి |
| ii) జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ | B) హోం కార్యదర్శి |
| iii) జాతీయ కార్యనిర్వహణ కమిటీ | C) క్యాబినెట్ కార్యదర్శి |
| iv) విపత్తు సమన్వయ కమిటీ | D) ప్రధాన మంత్రి |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | A | B | C | D |
| 2) | D | C | B | A |
| 3) | A | B | D | C |
| 4) | D | C | A | B |

**14.** అంతర్జాతీయ విపత్తు తగ్గింపు మూడో సదస్సు 2015, మార్చి 18న ఎక్కడ జరిగింది?

1) కొబే 2) సెండాయ్ 3) పారిస్ 4) బ్యాంకాక్

**15.** నూతన జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక (NDMP) ను 2016, జూన్ 1న న్యూదిల్లీలో ఎవరు విడుదల చేశారు?

1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి

3) ప్రధాన మంత్రి 4) హోంమంత్రి

**16.** కిందివాటిని జతపరచండి.

| సంస్థ | కార్యాలయం |
|---|---|
| i) అంతర్జాతీయ విపత్తు - తగ్గింపు సంస్థ | A) బ్యాంకాక్ |
| ii) ఆసియా విపత్తు ప్రతి స్పందన సంస్థ | B) జెనీవా |
| iii) సార్క్ విపత్తు తగ్గింపు సంస్థ | C) నాగ్‌పూర్ |
| iv) నేషనల్ సివిల్ డిఫెన్స్ కాలేజీ | D) దిల్లీ |
| | E) పుణె |

i ii iii iv

1) B A D C 2) B A D E

3) A B C D 4) D C B A

**17.** కింది అంశాల్లో సరైనవాటిని గుర్తించండి.

a) అంతర్జాతీయ సునామీ అవగాహన దినోత్సవం నవంబరు 5

b) జాతీయ విపత్తు అవగాహన దినోత్సవం - అక్టోబరు 29

c) అంతర్జాతీయ విపత్తు కుదింపు దశాబ్దం - 1990 - 2000

1) a 2) b 3) a, c 4) a, b, c

**18.** దీర్ఘకాలిక విపత్తు ప్రణాళిక అభివృద్ధిని ఏ రకమైన విపత్తు స్థాయిలో సూచిస్తారు?

1) L1 2) L2 3) L3 4) L0

**19.** 'జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక' (NDMP)లో మొత్తం ఎన్ని లక్ష్యాలు ఉన్నాయి?

1) 10 2) 14 3) 16 4) 18

**20.** కింది అంశాల్లో సరైన దాన్ని గుర్తించండి.

a) విపత్తు సహాయ నిధిని ఏర్పాటుచేయాలని 9వ ఆర్థిక సంఘం మొదట సిఫారసు చేసింది.

b) 13వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు జాతీయ విపత్తు సహాయక నిధిని 2010, ఏప్రిల్ 1న ప్రారంభించారు.

c) 14వ ఆర్థిక సంఘం 2015-20కి గాను ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2,489 కోట్లను సిఫారసు చేసింది.

1) a 2) a, c 3) b, c 4) a, b, c

**సమాధానాలు**

1-3; 2-3; 3-2; 4-3; 5-4; 6-1; 7-4; 8-1; 9-2; 10-3; 11-3; 12-3; 13-2; 14-2; 15-3; 16-1; 17-4; 18-3; 19-2; 20-4.

**రచయిత: కె.గోవర్ధన్ రెడ్డి**